పొద్దుటినించీ వాన తెరలు తెరలుగా పడుతోంది. మూడో పీరియడు అయేటప్పటికి చాలా వరకూ తగ్గిందిగాని, గాలి ఎక్కడా బాగులేదు. స్కూలు కంటిన్యూచేసి మరో పీరియడు నడిపి మధ్యాహ్నం సెలవు ఇచ్చేద్దామని నాలుగో పీరియడులో అనుకున్నారు ఉపాధ్యాయులు. ఎవరో హెడ్మాస్టరు గారితో అనడం ఆయన నోటీసు క్లాసులకి పంపడం జరిగింది.

"పొద్దున వచ్చిన వెధవలందరూ ఉన్నట్టేనా?" అని ఒక ఛలోక్తి విసిరిన వారు విసిరి మొత్తంమీద పిలవకుండా హాజరు గుర్తించుకుపోయేరు మేస్టర్లు.

స్కూలు విడిచిపెట్టే టైముకి మళ్ళీ జల్లులుపడ్డం మొదలెట్టేయి.

పిల్లలంతా తడుస్తూనే వెళ్ళిపోయేరు.

"వాళ్ళలా తడుస్తూ మనం ఎక్కడ అఘోరించగలం?" అన్నారు విశ్వనాథం గారు, కామన్ రూములోకి అడుగుపెడుతూ నాటకంలోని స్వగతంలా తనలో తను అనుకుంటున్నట్టూ. అక్కడున్న వాళ్ళతో అంటున్నట్టూ. అది ఆయన తరహా.

చెప్పుకునే శంకరశాస్త్రిగారు ఒకరు.

శేషశాయిగారు మరొకరు. ఉన్న ఊరు అయిన ఒక సంస్థానపు పట్నంలో చేసినప్పుడేదో చిన్న నౌకరీ చేసీ చెయ్యనప్పుడు స్థిరచరాస్తులని మార్చుకునీ కాలక్షేపం చేసినవారు, ఆయనకి నలభయ్యేళ్ళు పైనపడేసరికి నిరుద్యోగభూతం ఆయన్ని పట్టుకుంది. అప్పటికి వున్న అయివేజు కూడా హరించిపోయింది. అంతలో అదృష్ట వశాత్తూ రెండు వందల మైళ్ళ దూరంలో వున్న ఈ ఊరి ఈ హైస్కూలులో ఉద్యోగం దొరికింది.

ఆయన చాలా అమాయకులు. ఆయన అమాయకత్వానికి తగిన ఊరు అది. గ్రామస్థులూ, ఉపాధ్యాయులూకూడా చాలా మంచీ మర్యాదా ఉన్నవారు. పిల్లల భక్తి సరేసరి.

ఆయన బియ్యే మాత్రమే. బియ్యీడీ కారు. అయినా స్కూల్ ఫైనలు దాకా వెళతారు.

వెంకటశాస్త్రిగారు "ఇహ మన మాటేమిటి?" అనగానే ఆయన మెల్లిగా లేచి

విశ్వనాథంగారు తన మామూలు ప్రకారం కిటికీలో కూర్చున్నారు. అక్కడ జల్లు కొట్టడంలేదు.

"మీరెందుకు మేస్టరుగారూ? అతనే వస్తాడు, రండి వచ్చి కూర్చోండి" అన్నారాయన శేషశాయిగారితో, వీథిలోకి వెళ్ళిపోతున్న మనవడిని తన దగ్గరకి పిలిచి కూర్చోబెట్టుకుంటున్నట్టు.

ఆయనకి అలాటి సందిగ్ధ పరిస్థితి కల్పించినందుకు కొంచెం సిగ్గు పడుతూనూ దాన్ని కప్పిపుచ్చుకోవడానికీ, తనపట్ల ఆయనకున్న గౌరవానికీ కలిగిన ఆనందం వల్లా, నవ్వుతూనూ వచ్చి కూర్చున్నారు శేషశాయిగారు.

"ఇవాళ మా ఇంట్లో ఆబ్దీకం."

"చెప్పేరుకారు."

"చెప్పడానికేదీ? క్యాజువల్ లీవులు అయిపోయేయి. కోర్సు లుండిపోయేయి. ఏదో తొమ్మిదింటికే పెట్టేసి వచ్చేశాను. వరుణదేవుడి ఆధ్వర్యాన జరిగింది. బ్రాహ్మలకి పంచనీళ్ళలో కాళ్ళు కడుక్కుని వచ్చి కూర్చోమని చెప్పి, అయిందని

డబ్బు జీవితాల్ని శాసించే కాలంలో మనం జీవిస్తున్నాం. కాదంటారా?

బోర్డులో పనిచేసి రిటయిరయి మళ్ళీ ఈ కమిటీ స్కూల్లో చేరినవారు. గొప్ప వ్యక్తిత్వం ఉన్న మనిషి. స్కూల్లో ఆయన ఇంట్లో మసులుతున్నంత స్వేచ్ఛగా మసులుతున్నట్టు కనబడతారు. ఆయన స్వగతాలు చుట్టుపట్ల ఉన్నవారు విననట్టు ఊరుకోకూడదు. వినాలి. విని ఏదో విధంగా ఎవరో ఒకరు జవాబిచ్చి తీరాలి.

ఇప్పుడు రామచంద్రం అనే యువక ఉపాధ్యాయుడు. "కుర్రవాళ్ళు గనక మంచి హుషారుగా వుంటారు" అన్నారు అప్పుడే తనేదో పెద్దయినట్టు.

"కడుపులో మాడుతూంటే అంతా హుషారే" అన్నారు సోమయాజులుగారు, మరో రిటయిరైన బోర్డు స్కూలు మేస్టరు గారు.

"ఇహ మన మాటేమి టంటారు?" అన్నారు వెంకటశాస్త్రిగారు, బదిలీల బాధ తప్పుతుందని ఇరవయ్యేళ్ళ బోర్డు సర్వీసు వొదులుకుని ఈ స్కూల్లో ప్రవేశించినవారు.

ఆ స్కూల్లో మేస్టర్లంతా దాదాపు ఆ వూరివారో ఆ చుట్టుపట్ల రెండు మూడు మైళ్ళలోపున ఉన్న వూళ్ళవారో.

ఇద్దరు మాత్రం కారు.

ఆంధ్రదేశంలోని అన్నిచోట్లా పని చేశాననే కొంతవరకూ నిజం.ఉన్నమాటనే

"ఈ అప్పలస్వామిని పిలుద్దాం ఉండండి. నాకూ ఆకలిగానే వుంది" అంటూ బయటికి వెళ్ళబోయేరు.

ఆయన వైఖరి ఎప్పుడూ పరిపరివిధాల ఆలోచిస్తున్నట్టు ఉంటుంది. అసలు వెంకట శాస్త్రిగారు అలా అనడంలో ఉద్దేశం ఆయన్ని వెళ్ళమనికాదు సరిగదా, పాపం నోరూ వాయీలేని వారుగదా ఆయనకీ టిఫినూ అదీ తెప్పించినట్టు ఉంటుందని విశ్వనాథం గారితో అన్నట్టు (వాళ్ళిద్దరూ "ఏమండీ" అని మన్నించుకోవడం మిగిలిన స్నేహితులు). అయినా మొహమాట పడి లేస్తారు శేషశాయిగారు. ఎవర్నో ఒకర్ని ఆ పనికి పురమాయించ మన్నారనుకుని ఆయితే అలా లేచివెళ్తే "అయ్యో మేస్టరుగారూ మీతో అన్నానా?" అని ఆయన నొచ్చుకోవచ్చునని తోచి గొణుక్కున్నట్టు ఆ కాస్త మాటా అని లేస్తారు. అదీగాక అందరిలోనూ తనకి కావలసినవి బంట్రోతుకి చెప్పడానికి ఆయనకి చిన్నతనం. ఆయన తినేది ఒక్కటే ఇడ్లీ, తాగేది ఒక్కటే టీ. అందరికన్నా తక్కువన్న మాట.

రెండు ఫలహారాలూ కాఫీలూ తెప్పించుకునేవాళ్ళు ఎక్కువ. మూడు కావలసి బాగుండదని ఊరుకునేవాళ్ళూ ఉన్నారు.

పించి నేనూ నాలుగు మెతుకులు తిని తిన్నగా క్లాసుకి వచ్చేశాను." అన్నారు మంచినీళ్ళప్రాయంగా విశ్వనాథంగారు.

"తెలుగు హాస్యం" అన్న పుస్తకమూ. తదితర పరిశోధక వ్యాసాలూ చదివే ఉంటారు మీరు. ఆయనా హాస్యప్రియులు. అతిశయోక్తులతో మాట్లాడం ద్వారానూ తనూ ఇతరులూ చెయ్యనివి చేసినట్టు చెప్పడం ద్వారానూ, మరికొన్ని విధాలా హాస్యం ఒలికిస్తారు ఆయన.

ఆయనకేదో సంకల్పబలం ఉన్నట్టు అప్పలస్వామి వచ్చి తిన్నగా ఆయన దగ్గరకెళ్ళేడు.

"గవర్రాజుని తీసుకుని మా ఇంటికోసారి వెళ్ళు" అన్నారు విశ్వనాథంగారు, గబుక్కున ఏదో సభా నిర్వహణంలాటి పనిలో అటూ ఇటూ ఆత్రుతగా తిరుగుతూ ఎవరికోసమో ఎదురుచూస్తున్న పెద్దకి ఆ కార్యకర్త కనబడగానే అతనికి చెప్పవలసినది చెప్పినంత వేగంగా. ఆయనలో ఉన్న చురుకుదనం అలాటిది. కళ్ళతో ఎక్కువ చెబుతూ వుంటారు ఎప్పుడూ.

బంట్రోతు నిష్క్రమించేడు. ఆయన ఇల్లు దగ్గరే. త్వరగా గవర్రాజుతోసహా తిరిగొచ్చేడు.

గోపాలం వర్ణన ప్రారంభించేడు.

అతను విశ్వనాధంగారికి మునుపు శిష్యుడు- ఇప్పుడు సహోద్యోగే అయినా మునుపటి భక్తితోనే మసులుతాడు.

"అట్నే మా కోసం వేరే స్పెషల్‌గా చేయించినట్టున్నారు" అన్నారు సోమయాజులుగారు.

"స్పెషలూ లేదు, మినెగులూ లేదు. పొద్దున పిండిలోనే మరికాస్త కారం కలుపుతారు. శ్రమ తగ్గుతుంది గదాని వడలలా వేచి తీసేస్తారు. నువ్వులుండలు అవే. అవేమిట్రా గోపాలం, పాపాలా?—"

"అప్పాలండి," అన్నాడు గోపాలం నవ్వుతూ.

"పాపాలన్నా తప్పులేదు. మన అప్పడాలని హైదరాబాదువేపు పాపడాలంటారు. మీ రెరుగుదురా?" అన్నారు శంకరశాస్త్రిగారు.

"ఏకంగా మమ్మల్నేనా పిలిచేరుగారు." అన్నారు శేషశాయిగారు నవ్వుతూ.

"ఇప్పుడయితేనేం? దయచెయ్యండి" అన్నారు విశ్వనాథంగారు గట్టిగా అలాటి మాటలంటున్నప్పుడు ఆయన మాటల్లో గౌరవంతో కూడిన తీవ్రత ఉట్టిపడుతుంది.

మళ్ళీ ఆయన ఇబ్బంది పడకుండా "మీరెక్కడొస్తారు బాబూ" అన్నారు.

"అయినా వొచ్చినట్టేవుంది."

హెడ్మాస్టరుగారి గదిలోకి ఫలహారం వెళ్ళింది.

ఆరగింపులు ఆరంభమయేయి.

ప్యూనులు మరో ట్రిప్పువేసి కాఫీలు తెచ్చేరు.

"నాయనా మా ఇంటి దగ్గర నీపని అయినట్టేనా?" అంటూ జేబులోంచి రెండు రూపాయల నోటు తీసేరు విశ్వనాధంగారు. నిత్య యౌవనంలో ఉన్నట్టు ఉత్సాహంగా కనబడే మేస్టరుగారిలాగే పెళుసుగా ఉన్న కొత్తనోటు అది.

"ఇరవయి ఇద్దరు కదూ- మరో రెండు కిళ్ళీలు ఎక్కువైతేనేంలే, ఇరవయి నాలుగు తీసుకురా - ఇరవయి నాలుగు అర్థణాలు ముప్పావలా, ఒక బర్కిలీ సిగరెట్ల పెట్టె కూడా తీసుకురా-అదెంత?"

"ఆరణాలండి" అన్నాడు అప్పలస్వామి మహా భయభక్తులతో.

"రక్షించేవు. ఇంకా మనకే బోలెడు చిల్లర వస్తుంది. వెళ్ళి జాగ్రత్తగా రండి."

"సిగరెట్లు వొద్దు మేస్టారూ నా దగ్గిర ఉన్నాయి" అన్నారు రామచంద్రంగారు.

"ఉంటే కాల్చుకోవడానికి ఎంతకాలం లేదు? మనలో పట్టుమని పది మందికి లేదు ఈ అలవాటు—"

"ఈపాటి భాగ్యానికి మీరు వెలితి పడడం ఎందుకు?" అన్నారు వెంకటశాస్త్రిగారు నవ్వుతూ నశ్యం డబ్బీ తీస్తూ.



# ఆనంద మార్గం



ఇంటర్ ఎకనమిక్స్ పేపర్లో...."ఉపాంత క్రమక్షీణ ప్రయోజన సిద్ధాంతము"....గురించి రాయమన్నాడు.

ఒకావిడ ఇలా రాసింది;

"ఇదేం ప్రశ్నండి బాబు. తిన గతిన గ గారెలే చేదయినట్టు".

—యస్. రాజేశ్వరీ శర్మ, హైదరాబాద్

★

ఒకడు : ఏమోయ్! నీ ఉద్యోగం పోయిం దటగా?

మరొకడు : అవును. కొన్ని సమస్యల వల్ల.

మొదటివాడు: ఎవరికి? నీకా, మేనేజరుకా?

రెండవవాడు: కాదు. నాకు, మేనేజరు పి.ఎ.కి.

—యస్. భారతి, తెనాలి

★

ఒక సినీతార : నా నలభయ్యవ జన్మదినం సంగతి ఇప్పుడు తల్చుకుంటే గుండె జల్లు మంటోంది.

మరొక నటి :(ఆదుర్దా నటిస్తూ) ఏం! ఆ రోజు ఏమైనా ప్రమాదం జరిగిందా?

★

"నీ కోటు చాలా బాగుందోయ్"

"దీన్ని పదేళ్ళనుంచి వాడుతున్నాను."

"అంతకాలమైనా సరికొత్తదానిలా, మిల మిలా మెరిసిపోతోందే!"

"ఆరేళ్ళ క్రిందట మళ్ళీ లైనింగ్ వేయిం చాను. మూడేళ్ళ క్రిందట తిరగేసి కుట్టించాను. వారం రోజుల క్రిందట భోజన హోటలులో కోటు స్టాండు మీద ఉంచి, దాని బదులు మరో కడి కోటు పట్టుకు వచ్చేశాను.

★

ఒక డాక్టరు తాను వైద్యం చేసిన రోగి మరణానంతరం వీలునామా అమలుచేసే అధి కారి ముందర హాజరై—

"నేనాయనకు వైద్యం చేశానని ప్రమాణం చేసి చెప్పవలసి ఉంటుందా?" అని అడిగాడు.

"అక్కర్లేదు, ఆయన మరణించటమే మీరు వైద్యం చేసినందుకు పెద్ద నిదర్శనము" అన్నాడా అధికారి చిరునవ్వుతో.


★

రాజకీయోపన్యాసకుడొక సభలో "మనం గోధుమలెక్కువగా పండించాలి" అన్నాడు. 'మరి గడ్డో' అని సభలోనుంచి కేక.

"నేను ప్రస్తుతం మనుష్యుల ఆహారం గురించి మాట్లాడుతున్నాను. మీకు కావలసిన దానిని గురించి తర్వాత చెపుతాను" అని ఉపన్యాసకుడు టక్కున సమాధానం చెప్పాడు.

—జె. రాఘవేంద్రరావు, గుడివాడ

★




"నశ్యం కూడా తెప్పించమని సెలవా" అన్నారు చేతులుకట్టుకుని విశ్వనాథంగారు.

"టీపార్టీలలో ఆ సంప్రదాయమే లేదు కదండీ" అన్నారు అప్పుడే మర్యాదకోసం కామన్ రూములోకి వచ్చిన హెడ్మాస్టరు గారు.

అందరూ ఒకసారి గౌరవంగా లేచి నిల బడ్డారు.

ఆయన కూర్చున్నాక అందరూ కూర్చు న్నారు.

"లేకపోతేనేం పితృకార్యం పేరుచెప్పి ఒక జీతం ఖర్చు పెట్టనియ్యండి" అన్నారు వెంకటశాస్త్రిగారు.

"ఏదీ రెండు పదులు మారిస్తే ఇంకా ఇవుగో" అని జేబులో చిల్లర నోట్లు వున్నట్టు కొంచెం పైకి తీసి చూపించేరు.

ఎంత వుందో తెలియలేదు. ఎవరికీ అక్కరలేదు. కూడా.

సోమయాజులుగారి చిన్న కొడుకు గొడుగు పట్టుకొచ్చేడు.

వానకూడా ఒకపక్కనించి వెలుస్తూంది.

ఈ కథాకాలం, 1950.

* * *

ఒక పావు శతాబ్దం—అక్షరాలా ఇర వయ్యయిదేళ్లు—గడిచింది.

అప్పటికీ ఇప్పటికీ ఋతుధర్మాలలో మాత్రం అంతమార్పులేదు గనక ఇప్పటికీ వానలు పడుతూనే ఉన్నాయి.

ఒక రోజు పొద్దుటినుంచీ అదేపనిగా కురుస్తోంది వర్షం.

ఆ స్కూలు రేడియోలో వాతావరణ సూచన విన్న స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంటు "రాగల నలభయి ఎనిమిది గంటలదాకా వాతావరణం బాగుండని కారణంగా పాఠశాల మూసివెయ్యవలసిందని హెడ్మాస్టరుగారికి విజ్ఞప్తి చేశాడు.

ఆయనకి అతన్ని చూస్తే చికాకు. "ఉపాధ్యాయులతో మాట్లాడి చెబుతా" నన్నారు.

"వాళ్ళతో మనకెందుకు గొడవ?" అన్నారు ఇంకా రిటయిరవని రామచంద్రం గారు వొచ్చి.

స్కూలు ఆ మధ్యాహ్నానికి మాత్రం మూసేస్తున్నారనీ, మర్నాడు యథా ప్రకారం పాఠశాలకి హాజరుకాని విద్యార్థులమీద చర్య తీసుకోబడుతుందనీ నోటీసు పంపించేరు.

హెడ్మాస్టరుగారు ఒక ఎమ్. ఏ. ఆ పాఠశాల అదివరకే కాలేజీ అయింది. ఆ కాలేజీలో కొన్నాళ్ళు లెక్చరరుగా పనిచేసి, వెనకటి హెడ్మాస్టరుగారు పదవీ విరమణ చేసినప్పటినించీ పని చేయసాగేరు ఆయన.

**ఇప్పుడు ఉపాధ్యాయులు ఎక్కువయేరు.**

కొంతమంది స్టాఫ్ రూమ్‌లోకీ, కొంత మంది లైబ్రరీలోకీ, సైన్సు టీచర్లు లేబరెటరీలోకి దారి తీసేరు.

ఆ నాటి ఉపాధ్యాయులు కొందరు స్వర్గస్తులయేరు.కొందరు విశ్రాంతిలో ఉన్నారు. ఒకాయన కాలేజీలోకి మారేరు.

కొత్త ఉపాధ్యాయులలో కొందరు ఎమ్. ఎ., బి. ఇడి. లు కూడా వున్నారు. కొందరు బియ్యే బియ్యీడీలని లోయరు ఫారాలకి వేశారు. ఆరు ఏడు తరగతులుంటున్నారుకదా, వాటికి.

ట్రెయినింగవనివారు మట్టుకు ఎవరూ లేరు.

రామచంద్రం కామన్ రూమ్‌లోకి వచ్చేటప్పటికి ఏ విషయంమీదో చర్చ జరుగుతోంది.

"మనీ సర్క్యులేషనంత దగా మరొకటేదైనా ఉంటుందా? అందులో అందరికీ డబ్బెలా వస్తుందండీ?" అన్నారు చలపతి రావుగారు విశాఖపట్నానికి చెందిన ఒక బియ్యీడీ.

కొత్త మేష్టర్లలో సగానికి సగం మంది దూరపు వూళ్ళవాళ్ళే.

"ఎలా వస్తుంది? అందుచేతనే అది దగా అని ఇట్టే తెలిసిపోతుంది. దగా అని తెలియని ఈనాటి లక్షాతొంభై లాటరీల సంగతి చూడండి" అన్నారు రామచంద్రం గారు సందర్భం తెలియకపోయినా చర్చలో పాల్గొంటూ.

"సామ్యవాదాన్ని మనీసర్క్యులేషన్‌తో పోలుస్తున్నారు కొందరు." అన్నారు ఆ సందర్భంగా బ్లిట్జ్ తిరగవేస్తున్న జానకిరామయ్యగారు, ప్రయివేట్లు చెప్పని ఒకే ఒక్క ఉపాధ్యాయులు. ఆయనకి కథల వల్ల కొంత వస్తూంటుంది.

దానిని ఎవరూ అంత పట్టించుకోలేదు.

"మా చిన్నమ్మాయి ఆడుకుందుకు ఓ పది రంగుకాగితం ముక్కలయినా ఉంటాయని నెలనెలా కొంటున్నాను. నేను లాటరీ టిక్కెట్లు—ఈ రాష్ట్రాలన్నింటిలోనూ మనకి ఆప్త బంధువు లుండికాదు." అన్నారు నరసింహారావుగారు నవ్వుతూ.

"ధరలన్నీ పెరిగినా వాటికి తగినట్టు బ్యాంకు వడ్డీరేటు పెరిగిందా?" అన్నారు ఒకరు.

"కంపెనీల లాభాలూ పెరిగినట్టూ కనబడదు. నూరూ, వెయ్యీ పెట్టి షేర్లుకొంటే డివిడెండే సరిగారాదు" అన్నారు మరొకరు.

కృష్ణ మోహన్ అని ఒకాయనఉన్నారు- చిన్నవారు. మనని బాధించని సమస్యల గురించి పట్టించుకో కూడదనే హాస్య దృష్టితో కూడిన వేదాంతం ఉన్నవారూ. "బేంకులో డబ్బూ, షేర్లూ మనకెవరికీ లేవుగదా మేష్టరుగారూ" అన్నారు నవ్వుతూ.

"చిట్‌ఫండ్సూ, లోన్లూ, వాయిదాల పద్ధతిమీద కొనుగోళ్ళూ ఎన్ని వచ్చేయో చూడండి. జీతాలు, కరువుభత్యాలు, ట్రావెలింగ్ ఎలవెన్సులు,వెహికిల్ ఎలవెన్సులు" హెచ్. ఆర్. ఏ.లు, ఇంకా మీరు విన్నారు గాదు, కాఫీ, టీ ఎలవెన్సులూ, ఇలాటి వెన్ని వచ్చి పడ్డాయో చూడండి అన్నారు రమణమూర్తిగారు. ఈయన వెంకటశాస్త్రి గారి కొడుకు.

ఆ విశ్వనాథం గారి తర్వాత వచ్చిన



మరో విశ్వనాధంగారు "వీటన్నిటికీ వ్యతిరేకంగా మీరు చెప్పదలచింది ఏమిటి?" అన్నారు నవ్వుతూ. ఆయనా రమణమూర్తిగారూ స్నేహితులు.

"ఇన్ని వుండి మీరూ, నేనూ జీవితంలో ఏమైనా శాంతి సుఖం అనుభవిస్తున్నామా అని?" అన్నారాయన కాస్త దెబ్బలాడుతున్నట్టు.

"కాఫీ, టీలు అంటే జ్ఞాపకం వచ్చింది– మన తీర్థ ప్రసాదాల మాటేమిటి?" అన్నారు భమిడిపాటి కామేశం అనే ఒకాయన. ఈయనే ఆ హాస్య రచయిత కాబోలు అనుకునేవారూ ఉన్నారు. "బాబూ హాస్యంతోగాని నాకు ఎలాటి సంబంధమూ లేదు." అని ఆయన రాసిస్తూ ఉంటారు. లేనిమాట కొంతవరకూ నిజమే. రచయిత కారు. కాని హాస్యప్రియత్వం లేనివారు కారు. ఈ రోజుల్లో హాస్యదృష్టి లేకపోతే ఎవరు బతకగలరు? (ఇదీ ఆయనే అంటూ ఉంటారు అప్పుడప్పుడు.)

"నేను ఫ్యాన్‌లను పంపించేనులెండి." అన్నారు డ్రిల్లు మేస్టరుగారు.

హోటల్లో అందరికీ ఖాతాలు ఉన్నాయి. ఎవరికేం కట్టాలో ఆ హోటలువాళ్ళకే తెలుసు.

ఇప్పుడు చాలామందికి ఒక్కొక్కటే టిఫిను.

"ఇంతకీ చర్చ దేనిగురించండీ?" అన్నారు రామచంద్రంగారు తన కాంపోజిషన్ పుస్తకాల కట్టని దేనినో సరిచూసుకుంటూ.

"చర్చీ లేదు, మసీదూ లేదు" అంటూ ఆయన దగ్గర చేరేరు కామేశంగారు. మిగతా వాళ్ళెవరూ ఆయన ప్రశ్న ఆలకించి జవాబిచ్చే స్థితిలో లేనట్టూ, తనే బోధపరచాలనుకుంటున్నట్టూ.

"ఊఁ?"

"ఎంత వచ్చినా ఎంత సంపాదించుకున్నా చాలకపోవడంలోని గమ్మత్తేమిటంటారు? అని ఆదినారాయణగారు అనడంతో వచ్చేయి ఈ మాటలన్నీ.

"సంతాననిరోధం, ప్రాజెక్టుల నిర్మాణం, కంట్రోళ్ళు, ప్రపంచశాంతి మహాసభలూ ఇవేవీ సామాన్యుడికి పిడికెడు శాంతిని ప్రసాదించలేకపోతున్నాయి అన్న అంశంమీద సాగింది చర్చ.

బ్లాక్ మార్కెటింగ్‌ని అరికట్టకపోతే లాభంలేదు అన్నారు ఒకరు.

"బ్లాక్‌మనీ ఖాతమే దీనంతటికీ కారణం అన్నారు మరొకరు.

"సహకారోద్యోగం ప్రయివేటు వ్యాపారానికి గొడ్డలిపెట్టు అన్నాడు అరనిముషం చర్చలో పాల్గొని నిష్క్రమించిన మన జమాను, సహకారోద్యమంఅని అతని భావం అని తమకి నేను వేరే మనవి చెయ్యక్కర్లేదు గదా.

"బ్లాక్‌మనీ సర్క్యులేషన్‌ని అరికట్టలేరా? ఇంకా– ఇక్కడ ఇంతా అక్కడ ఇంతా "బ్లాక్‌మనీ పట్టివేత" గురించి పేపర్లో పడుతూంటుంది? అన్నారు మరొకరు.

"మనీ సర్క్యులేషన్‌లాటి వాటినే అరికట్టలేకపోతున్నారు? అన్నారు మరెవరో కాస్త చమత్కారంగా.

"తర్వాత కథ తా–మె–రి–గి–న–దే—" అని ముగించేరు కామేశంగారు.

ఫ్యానులు కాఫీ, టీలు, టిఫిన్లు పట్టుకొచ్చి బల్లమీద పెట్టేరు.

వాటిని మేస్టర్లంతా తీసుకోవడం మొదలెట్టగానే వాన మరీ ఎక్కువయింది.

"బొరిద్దై వోప హతుంఢు వోవుకడకు వోవుంగదా ఆపదల్." అని చదువుతూ తనలో తను రాగం తీసుకుంటున్నట్టు తీస్తూ వచ్చి కూర్చున్నారు తెలుగు పండితులు.

తను చెబుతున్న ప్రతిపదార్థం పూర్తిగా రాసుకోందే కదలడానికి వీల్లేదని పిల్లల్ని మరి కొంతసేపు ఉంచేసినందువల్ల ఆలస్యంగా కామన్‌రూమ్‌లోకి వొచ్చేరాయన.

నాటికీ నేటికీ వొచ్చిన మరో మార్పు, కోర్సులుండిపోవడం బాధ చాలా ఎక్కువయింది ఇప్పుడు.

"ఈ వాన కదలనివ్వడం లేదు" అని గోపాలంగారు వ్యాఖ్యానించారు.


"అంతేనా జీతాలందవనో అలాటి వార్తేదైనా విన్నారా?"

"మునుపటికీ ఇప్పటికీ తేడా ఇదే. జీతాలు సకాలనికే అందుతాయి. కాని కాణీ మిగలదు."

"మళ్ళీ మీరూ ఆ టాపిక్కే ఎత్తుకున్నారూ? ఇప్పటిదాకా మేం మాట్లాడుకున్నదే దానిమీద.

"ఇంకా మీకు మాట్లాడుకోవడానికి ఓపిక ఉందీ?" అంటూ తనకా ఓపిక లేనట్టు ఫలహారానికి ఉపక్రమించేరు తెలుగు పండితులు.

సమకాలిక జీవితంలోని బాధలన్నీ అనుభవిస్తూ కూడానా? అన్నది ఆయన వ్యంజిత భావం. ★



"సంక్రాంతి ముగ్గు" — డి. వెంకటేశ్వర్లు, సూర్యాపేట